# వినియోగదారులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**- మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి**



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : వినియోగదారులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి రెస్టారెంట్ నిర్వాహకులను కోరారు. ఆదివారం పట్టణంలోని కోదాడ రోడ్డులో బొల్లం నాగేంద్రబాబు నూతనంగా ఏర్పాటు చేసిన మూవీ మహల్ రెస్టారెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రెస్టారెంట్లో భోజనం చేసేందుకు వచ్చే వినియోగదారులకు ఎటువంటి మిగతా 3లో

సూర్య 18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 09, డిసెంబర్ 2024 పేజీలు - 8

### ఎరుకల సమస్యల పై

# శాసనమండలిలో గొంతు విప్పుతా

**- ఎమ్మెల్సీ మల్లన్న**



భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసి తెలంగాణ ఆదివాసి ఎరుకల సమస్యలపై 9వ తేదీనాడు జరిగే శాసనమండలి సభలో తమ తరఫున సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెలియజేయాలని రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు నాయకత్వంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. పెండింగ్‌లో ఉన్నటువంటి సమస్యలు హైదరాబాద్ నిజాంపేట్‌లో ఎరుకల ఆత్మగౌరవ భవనంను పూర్తిచేయాలని పందుల పెంపకం పై ఆధారపడి జీవిస్తున్న ఎరుకల కుటుంబాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఎరుకల ఎంపవర్మెంట్ స్కీంను యధావిధిగా కొనసాగించాలని చేవెళ్ల ఎస్టీ డిక్లరేషన్ సభలో ప్రకటించిన ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా ఆదివాసి ఎరుకల అభివృద్ధి కోసం ప్రత్యేక ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చినారు ఇచ్చిన మాట ప్రకారంగా వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వము ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్ల బడ్జెట్ ఇవ్వాలని రాష్ట్రంలో ప్రత్యేక గిరిజన సమస్యలను పరిష్కారం కోసం ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామంలోని ఎరుకల నాంచారమ్మ జాతరకు 5 లక్షల రూపాయల బడ్జెట్ కేటాయించినారు కానీ సరిపోవడం లేదు కావున కాంగ్రెస్ ప్రభుత్వం 10 లక్షల బడ్జెట్ కేటాయించాలని ఓరుగల్లు ములుగు జిల్లా రామంజపురం గ్రామంలో కాకతీయ రాజులు 800 సంవత్సరాల క్రితం నిర్మించిన ఎరుకల నాంచారమ్మ పంచ కూటాలయం పుణ:నిర్మించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూతడి రవికుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, రాష్ట్ర కోశాధికారి వనం రమేష్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కూతాడి సురేష్, కేతిరి రాజశేఖర్, దేవరాజు యాదగిరి, బాణాపురం శ్రీరాములు, లోకినీ సమ్మయ్య, మానుపాటి రమేష్, ఓని సదానందం, ఎల్బీనగర్ అధ్యక్షుడు ఉంద్రాతి రవికుమార్, శివ, సతీష్, మల్లూరు ప్రసాద్ కుతాటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో సమగ్రంగా అభివృద్ధి చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని ఆలేరు ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆయన యాదగిరిగుట్టలో ప్రత్యేకంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం తాగు, సాగు జిల్లాలు రప్పించిన ఘనత తమదేనని అన్నారు. తన వ్యక్తిగత పనులను సైతం పక్కనపెట్టి నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో 120 చెరువులను నింపిన ఘనత తమదేనని అన్నారు. ప్రత్యేకంగా నిధులు విడుదల చేయించి పనులు ప్రారంభింపజేసామని అన్నారు. గోదావరి జలాలతో ఆలేరు నియోజకవర్గం రైతుల కాళ్లు కడగాలన్న లక్ష్యంతో కృషి చేస్తున్నానని ఆ దిశగా తాను సఫలీకృతుడిని అయ్యానని అన్నారు. నియోజకవర్గంలో మెడికల్ కళాశాల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం చేసింది ఏమీ లేదని విమర్శించారు. వారు కేవలం ప్రొసీడింగ్స్ ఇచ్చి శిలాఫలకాలికే పరిమితమయ్యారని అన్నారు. కానీ తాము నిధులు విడుదల చేయించి పక్కాగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. తమ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయని అన్నారు. వారు అనవసర విమర్శలు చేయకుండా తమకు అభివృద్ధిలో తగిన సూచనలు సలహాలు ఇస్తే స్వీకరిస్తామన్నారు. ఆలేరు నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలో అగ్ర పదాన నిలిపేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. తాను 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. సామాన్యులకు ఎలాంటి ఇబ్బందులు, ఆపద కలిగిన తాము అండగా ఉంటూ తమ శక్తి మేరకు ఆదుకుంటున్నామని అన్నారు. తన సొంత డబ్బులతో ఆయా గ్రామాలలో చెరువులు, కాలువల మరమ్మత్తులకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో అత్యధికంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇప్పించాము. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నియోజకవర్గం పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. సంవత్సర పాలన తమకు పూర్తి స్థాయిలో సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. ఇకముందు కూడా అందరి సలహాలు సూచనలతో మున్ముందు మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు మిగతా 3లో


# కుర్మ సంఘ భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : డిసెంబర్ 14వ తారీకున హైదరాబాదులోని కోకాపేటలో జరిగే రాష్ట్ర కురుమ సంఘం నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా కురుమ సంఘం నాయకులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావలసినదిగా యాదగిరిగుట్ట లోని ఎమ్మెల్యే గారి స్వగృహం లో కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుర్మ సంఘ భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు కార్యక్రమంలో యాదగిరిగుట్ట తాజా మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు గవ్వల నరసింహ, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, ఆలేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ రేగు బాల నరసయ్య, రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి డుంకే బాలకృష్ణ, తుర్కపల్లి మండల కురుమ సంఘం అధ్యక్షులు గుండా భాస్కర్, ఆత్మకూరు మండల కురుమ సంఘం అధ్యక్షులు కోరే బిక్షపతి, యాదగిరిగుట్ట మండలం కురుమ సంఘం అధ్యక్షులు కౌడే మహేందర్, యాదగిరిగుట్ట పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు కర్రే లక్ష్మణ్, భువనగిరి మండల కురుమ సంఘం నాయకులు కందాల కృష్ణ, రాజపేట మండల కురుమ సంఘం కార్యదర్శి రేగు సిద్ధులు, నాయకులు పర్వతాలు, రేగు సిద్ధిరాములు, ఒగ్గు మహేష్, మిర్యాల ఐలయ్య పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలకేంద్రానికి చెందిన రణధీప్ రెడ్డి శ్రావ్యరెడ్డిల వివాహ వేడుక రాక్ఎంక్లేవ్‌లో ఆదివారం జరిగింది. ఈ వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్,నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్,దస్తగిరి,మంగ అశోక్,కాసుల రఘునందన్ గౌడ్,పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండి మోయిన్,ఉపాధ్యక్షులు తుమ్మల నర్సింహ రెడ్డి,మంగ లింగేష్,ఎలుగల నరేందర్,సనాది నవీన్,ఒగ్గు నాగరాజు,నవీన్,గోసుకొండ శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే స్ఫూర్తితో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన నందిపాటి ముత్తయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు వట్టికోటి శేఖర్ ఆదివారం మృతిని నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి తమ వంతుగా రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటునానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల పరమేష్, మండల నాయకులు కర్నాటి వెంకటేష్, మాజీ సర్పంచ్ భీమనపల్లి శంకరయ్య, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోయ లక్ష్మన్, బోయ సతీష్, నందిపాటి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశానికి మాజీ ఎమ్మెల్యే

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ అక్కేనపల్లి శ్రీరాములు ఇటుకులపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇంటి గృహ ప్రవేశ శుభకార్యానికి తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్. గాదరి కిశోర్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన గృహప్రవేశ శుభకార్యక్రమానికి హాజరైన మాజీ శాసనసభ్యులు డాక్టర్. గాదరి కిశోర్ కుమార్‌కు శ్రీరాములు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న గౌడ్, మామిడి సర్వయ్య, వెంకటరెడ్డి, శేఖర్ బాబు, చంద్రమౌళి, కల్లూరి నాగరాజు పాల్గొన్నారు.



# సెలవు దినాలలో క్లాసులు నిర్వహిస్తున్న నారాయణ, శ్రీ చైతన్య స్కూళ్లు

### జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ళ జనార్దన్ యాదవ్

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : నారాయణ స్కూలు, శ్రీ చైతన్య స్కూలు సెలవు దినాల్లో క్లాసులు నిర్వహిస్తున్నారని తగుళ్ళ జనార్దన్ యాదవ్ జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నారాయణ స్కూల్‌లో మీడియాతో మాట్లాడారు. సెలవు దినాలు లేకుండా స్కూలు నడపడం వల్ల విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారని, ఆ ఒత్తిడిలను తట్టుకోలేక విద్యార్థులు సూసైడ్లు చేసుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్లో అత్యధిక ఫీజులు తీసుకుంటున్న అధికారులు పట్టించుకోవడం లేదు అని తెలియజేశారు, ప్రైవేటు కార్పొరేట్ స్కూల్ లలో విద్యార్థు లు రోజు ఒక సూసైడ్ చేసుకుంటున్నారు, మరి ఆ స్కూల్ల మీద ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అధికారులు అని ఈ సందర్భంగా అన్నారు. 2009 విద్యాహక్కు చట్టం ఎందుకు తెలంగాణ రాష్ట్రంలో అమలు కావడం లేదు అని అన్నారు. సెలవు దినాల్లో ఏ తరగతి 1విద్యార్థులకైనా బోధన తరగతులు జరగవద్దని వారు డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు, ఒక ఫీజు నియంత్రణ లేకుండా వారి ఇష్టానుసారంగా విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద లక్షలలో ఫీజులు వసూలు చేస్తున్నారు, మరి జిల్లా విద్యాశాఖ అధికారి ఏం చేస్తున్నారని వారు అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలిక వసతులు అందడం లేదు, ఆటస్థలం లేదు, ఫైర్ సేఫ్టీ లేదు, క్వాలిఫైడ్ టీచర్లు



లేరు, విద్యార్థులు రెంట్ బిల్డింగ్ లో ఇబ్బంది పడుతున్నారు, ఇటువంటి స్కూళ్లకు పర్మిషన్ ఇచ్చిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో త్వరలో కలెక్టర్ గారిని కలిసి విద్యార్థుల సమస్యలను తెలియజేస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు భారీ అశోక్, ఆంజనేయులు, జన సేవా సమితి జిల్లా నాయకులు గణేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### బిజేపీ మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య

మునుగోడు, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి అని మునుగోడు బిజేపీ మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని చీకటిమామిడి గ్రామంలో 151, 152 బూతులలో శక్తి కేంద్ర ఇన్చార్జ్ కంభంపాటి నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన బూతు అధ్యక్షుల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళారు సూచించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి మొగుదాల శంభు, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, యువమోర్చా సీనియర్ నాయకులు జీడిమెట్ల జానీ, ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నెలకంటి రమేష్, దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శంకర్, సూర శ్రీశైలం, పగిళ్ల మహేష్, పాలకూరి నరేష్,అనంతరం నూతన బూతు అధ్యక్షులుగా అనంత నగేష్, మునుకుంట్ల సాయిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం చౌటుప్పల మండల కార్యదర్శి కొండే శ్రీశైలం అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ హాజరై మాట్లాడుతూ అధికార పార్టీ కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో మూడు నెలల్లో గొల్ల కురుమలకు రెండు లక్షల నగదు బదిలీతో రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సంవత్సరం గడుస్తున్న కానీ హామీ నెరవేర్చకుండా నిర్లక్ష్యం చేస్తుందని వాపోయారు. డీడీలు కట్టిన గొల్లకురుమలకు గొర్రెలు రాకపోగా అప్పుల పాలయ్యారని తెలిపారు. గత ప్రభుత్వం లాగే ఈ ప్రభుత్వం కూడా అలాంటి వైఖరిని చూపకుండా గొల్లకురుమలను ఆదుకోవాలని కోరారు. పశు వైద్యశాలలో నట్టల మందులు, గొర్రెలకు సంబంధిత మందులు అందుబాటులో ఉండటం లేదని అన్నారు. రాత్రి వేళల్లో కుక్కల బెడద, దొంగలు బాధ ఉందని



తెలిపారు. వీటి పట్ల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమనగొని బాలరాజు, గజ్జి పాండు, గడగంటి జంగయ్య, ఎర్రగోని మల్లేశం, గంగనబోయిన రిక్కయ్య,అరిగే బీరప్ప,కాసం వెంకటేశం, బిక్షపతి,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## బిగ్ బాస్ కంటెస్టెంట్ అరియాన గ్లోరీ

## ఘనంగా కెవిఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కర్నాటి విద్యాసాగర్ జన్మదిన వేడుకలు




మునుగోడు, మేజర్‌న్యూస్ : పేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి అని సినీనటి, బిగ్ బాస్ కంటెస్టెంట్, అరియాన గ్లోరీ అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కెవిఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కర్నాటి విద్యాసాగర్ పుట్టినరోజు సందర్భంగా యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె యశోద హాస్పిటల్ వైద్య నిపుణుల చేత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మునుగోడు ప్రాంత ప్రజలు సరైన వైద్యం అందుబాటులో లేక ఇబ్బంది పడుతుండడం చూసి ప్రాంత ప్రజలకు మంచి చేయాలని ముందుకు వచ్చిన మునుగోడు నియోజకవర్గం బడుగు, బలహీన వర్గాల నాయకుడు మరియు కెవిఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కర్నాటి విద్యాసాగర్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమన్నారు. అత్యంత అనుభవజ్ఞులైన యశోద హాస్పిటల్ సీనియర్ వైద్యుల చేత పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించడం చాలా సంతోషకరం అన్నారు. అంత కన్నా ముందు ఉచిత వైద్య శిబిరాన్ని వచ్చిన ఆరియాన గ్లోరికి కేవిఎస్ ఫౌండేషన్ సభ్యులు పూల బోకే ఇచ్చి స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉజ్వల రూరల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ చైర్మన్ బొడ్డు నాగరాజ్ గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ, కెవిఎస్ ఫౌండేషన్ సభ్యులు బొమ్మరబోయిన రాజు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, కొంపల్లి వెంకన్న, ముప్పవరం ప్రవీణ్, బొంతరగోనీ వెంకటేష్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఆలేరును అన్ని విధాలుగా

## అభివృద్ధి చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

(మొదటిపేజీ తరువాయి)

జర్నలిస్టులు మీద వర్గాల నుండి తమ పాలనపై అభిప్రాయాలను సేకరించి వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, ముత్యాల మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

అసౌకర్యాలు కలగకుండా చూడాలని, పార్కింగ్ సదుపాయం కల్పించాలని నిర్వాహకులను ఆయన కోరారు. కార్యక్రమంలో జక్కుల మల్లయ్య, కౌన్సిలర్ జక్కుల శంభయ్య, సులువ చంద్రశేఖర్, దగ్గుభాటి బాబురావు, కొడిమెల లక్ష్మణ్, రాము, అనీఫ్, దగ్గుబాటి రమేష్, వీరబాబు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ సభ్యుడు సాట్ల బాలయ్య మరణించారు. శ్రీ వీరాంజనేయ భవన నిర్మాణ కార్మిక సంఘం తరపున ఆదివారం దశదిన కర్మ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి 65 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు కానుగు బాలరాజు, గుండెబోయిన అంజయ్య, చుక్క యాదయ్య, నందగిరి వెంకటేష్, గొడుగు లక్ష్మయ్య, కడుపు ముత్తయ్య, లందగిరి యాదయ్య, పెద్దిరెడ్డి గోపాల్ ,మల్లేష్, లింగస్వామి, నరసింహ,శంకర్, యాదయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





మునగాల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బరాకత్‌గూడెం గ్రామ శివారులో పోలేను గూడెం రోడ్డులోని ఫంక్షన్ హాల్ వద్ద బొలెరో వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ మండలం, కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన సుతారి మేస్త్రి కందుల రాంబాబు(32) తన ద్విచక్రవాహనం పై బరాకత్ గూడెం వచ్చి తిరిగి స్వగ్రామం కరక్కాయలగూడెం వెళుతుండగా మార్గం మధ్యలో గ్రామ శివారుకు వచ్చేసరికి పోలేనిగూడెం నుండి బరాకత్ గూడెం వైపు ఎదురుగా వస్తున్న టీఎస్ 29 టీబీ 9253 నెంబర్ గల బొలెరో వాహనం డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో క్రింద పడిపోయిన రాంబాబు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కోదాడకు తరలించి మృతుని తల్లి కందుల లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ఘనంగా స్వర్ణగిరీషుడి తిరువీధి ఉత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : చతుర్దశ భువనాధీశుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం శ్రీ సుదర్శన నారసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30 నుండి 12:00 వరకు కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో,పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు శ్రీవారి వైభవోత్సవ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవంలో హైదరాబాద్ వాస్తవ్యులు చిగుళ్ల రామ్మూర్తి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. భక్తులు శ్రీవారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 4000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంత రహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మంగళహారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ఆలయంలో విశేష పూజలు

## యాదాద్రిలో భక్తుల రద్దీ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : పంచనారసింహులు కొలువై ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రంలో అది వారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. ఆదివారం సెలవురోజు కావడంతో యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచే తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్ల లో బారులు తీరిన భక్తులు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు, కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ధర్మదర్శనం 2గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనం, గంట సమయం పడుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్య నారాయణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

సూర్య



# మానవత్వం చాటుకున్న బాల్యమిత్రులు

**- మానవత్వం చాటుకున్న గురు శిష్యులు - తోటి స్నేహితులకు ఆపద వస్తే ఆదుకోండి**

**- ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు**

చండూరు, మేజర్‌న్యూస్ : వారంతా చండూరు గాంధీజీ పాఠశాలలో చదువుకున్న బాల్యమిత్రులు (2011-12,10వ తరగతి బ్యాచ్). బాల్య మిత్రులలో ఒక అమ్మాయి భర్త ఇటీవల మరణించడం, ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు ఉండడంతో దుఃఖంలో మునిగారు. ఏ విధంగానైనా తమ స్నేహితురాలు దోమలపల్లి జ్ఞానేశ్వరికి సహాయపడాలనే ఆలోచన వచ్చింది, వచ్చిందే తడవుగా అందరూ కొన్ని డబ్బులను పోగు చేసారు, 87,000 రూపాయలు అయ్యాయి. వీటన్నింటిని తీసుకొని తమ గురువు అయిన గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు దగ్గరకు వెళ్లి విషయం తెలుపగా, తాను తన గాంధీజీ ఫౌండేషన్ ద్వారా 20వేల రూపాయలను కలిపి 1,00,000 రూపాయలను జ్ఞానేశ్వరి ఇద్దరు కుమార్తెల పేరు మీదుగా బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేద్దామని నిర్ణయించి, ఆదివారం గాంధీజీ విద్యాసంస్థల యందు 1,00,000 రూపాయల చెక్కును, 7,000 రూపాయల నగదును గురుశిష్యులందరు కలిసి దోమలపల్లి జ్ఞానేశ్వర్‌కి అందించారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థలు మరియు గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ గాంధీజీ విద్యాసంస్థల పూర్వ విద్యార్థులు మానవత్వం చాటుకున్నారని, వీరిని ఆదర్శంగా తీసుకొని బాల్యంలో కలిసి చదువుకున్న స్నేహితులలో ఎవరికైనా ఆపద వస్తే ఆదుకోవాలని,




దానికి ఎప్పుడూ నేను ముందుంటానని అన్నారు. దోమలపల్లి జ్ఞానేశ్వరి ఇద్దరు పిల్లలను పదవ తరగతి వరకు మా గాంధీజీ ఫౌండేషన్ ఉచితంగా చదివిస్తుందని, ఆమె ధైర్యంగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, మాదగోని స్వామి, పులకరం వెంకన్న, సోము రవికుమార్, మన్నెం ప్రవీణ్, గురిజ శివ, బొమ్మరగోని ఉదయ్, విష్ణువర్ధన్ రెడ్డి, నాంపల్లి అశోక్, ఎర్రజెల్ల అనిల్, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి ట్రినిటీ మల్కంబ విద్యార్థులు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : కల్వకుర్తి రామాయణపేటలో జరగబోయే రాష్ట్రస్థాయి మల్కాంబ పోటీలలో 30 మంది విద్యార్థులు పాల్గొని ముగ్గురు జాతీయ సాయికి ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు జాతీయస్థాయి పోటీలకు ఎన్నిక చేశారు. వారిలో అండర్ 17లో ఎం.సహస్ర, ఎస్.శ్రీ హర్ష అండర్ 14లో కె.శ్రీ గణేష్ గెలుపొంది డిసెంబర్ 9 నుండి 13 వరకు మధ్యప్రదేశ్లోని ఉజ్జయినిలో జాతీయస్థాయిలకు ఆదివారం బయలు దేరారు. వారికి త్రినిటీ విద్యా సంస్థ చైర్మన్ కెవిబి కృష్ణారావు అభినందించి అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించాలని ఉద్దేశించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కం ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, కోచ్‌లు గోపాల్, సుమతి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక




చివ్వెంల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని వెంకట్ రెడ్డి పంక్షన్ హాల్‌లో ఆదివారం ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి సూర్యాపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎర్ర వీరస్వామి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సూర్యాపేట ఇన్చార్జ్ ములకలపల్లి రవి ముఖ్యఅతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో ఉద్యమాన్ని ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం చివ్వేంల మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా కొంగల సతీష్, ప్రధాన కార్యదర్శిగా కాంపాటి సాగర్, ఉపాధ్యక్షులుగా భాషపంగు బుచ్చిబాబు, అధికార ప్రతినిధి మోలుగురి సునీల్, సంయుక్త కార్యదర్శి కోడి లక్ష్మణ్, సహాయ కార్యదర్శి మొండికత్తి మనోజ్‌ను ఎన్నుకున్నారు. తదుపరి ఎంఎస్పి మండల అధ్యక్షుడిగా చెరుకుపల్లి కిరణ్, ఉపాధ్యక్షుడిగా మొండికత్తి జానకి రాములు, కార్యదర్శిగా యాసాని రోహిత్‌ను ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కొంగల సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడి పదవి ఇచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు పనిచేస్తానని, మాదిగ సోదరుల కష్టనష్టాల్లో పాల్గొని వారికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డు విజయ్ కుమార్, సిరపంగి లింగస్వామి, చెరుకుపల్లి సతీష్, భాషిపంగు వీరు సిరపంగి నవీన్, ఆది మల్ల మోహన్, రేమిడాల జగదీష్, ఏర్పుల మహేందర్, ఏర్పుల పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని చేనేత కార్మిక సంఘం భవనం వద్ద ఆదివారము పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి కంటి పరీక్షలను చేశారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి చేనేత టై అండ్ డై అధ్యక్షులు భారత లవ కుమార్, పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, ఉపాధ్యక్షులు భారత భూషణం, ప్రధాన కార్యదర్శి బొమ్మ హరి శంకర్, సహాయ కార్యదర్శి బిట్ల గణేష్, కోశాధికారి రుద్ర సూర్యప్రకాష్, డైరెక్టర్లు పొట్టబత్తిని వేణు కుమార్, కటకం శ్యాంసుందర్, గుండేటి శివరాజ్, కూరపాటి భాస్కర్, గుండు రాజేశ్వరి, గుర్రం హేమలత, రాష్ట్ర చేనేత నాయకులు చింతకింది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత పడుగు పేకల ఆత్మీయ కలయికను విజయవంతం చేయాలి

## చేనేత రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పద్మశాలి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ ,ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ తాను రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లిలో చేపట్టిన చేనేత పడుగు పేకల ఆత్మీయ కలయికను విజయవంతం చేయాలని చేనేత రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్ అన్నారు. నివారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం, కార్యవర్గం చేనేత నాయకులతో కలిసి ఆయన చేనేత కార్మికులకు కరపత్రాలను అందజేసి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి చేనేత టై అండ్ డై అధ్యక్షులు భారత లవ కుమార్, పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, ఉపాధ్యక్షులు భారత భూషణం, ప్రధాన కార్యదర్శి బొమ్మ హరి శంకర్, సహాయ కార్యదర్శి బిట్ల గణేష్, కోశాధికారి రుద్ర సూర్యప్రకాష్, డైరెక్టర్లు పోట్టబత్తిని వేణు కుమార్, కటకం శ్యాంసుందర్, గుండేటి శివరాజ్, కూరపాటి భాస్కర్, గుండు రాజేశ్వరి, గుర్రం హేమలత మరియు జన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు చింతకింది రమేష్,

పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు మంగళపల్లి శ్రీహరి, చేనేత నాయకులు ఏలే బిక్షపతి, జోగు శ్రీనివాస్, గజ్జల రామకృష్ణ, ముషం శివ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బసవలింగేశ్వర పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ బసవలింగేశ్వర కాలనీలో ఆదివారము శ్రీ బసవలింగేశ్వర పద్మశాలి సంఘం ద్వితీయ సంవత్సర సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ బసవలింగేశ్వర పద్మశాలి సంఘం ద్వితీయ సంవత్సరం ఎన్నిక వ్యవస్థాపక అధ్యక్షులు కర్నాటి పురుషోత్తం, గుండు సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు.అధ్యక్షులు వేముల ఎలేందర్, ఉపాధ్యక్షులు వల్లందాస్ నరేందర్ ,ప్రధాన కార్యదర్శి పగడాల నరేష్, కార్యవర్గ సభ్యులు కర్నాటి లక్ష్మి, కొంగరి నాగమణిలను ఎన్నుకున్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## అతిథి రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల రిజర్వాయర్, మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో అతిధి రెస్టారెంట్‌ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణలో రైతులకు రుణమాఫీతో పాటు, రైతుబంధు ప్రజల ఖాతాలో వేశామని ఆయన అన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించ లేదని ఇది ప్రజా ప్రభుత్వం ఘనత అని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అతిధి రెస్టారెంట్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వయ్య కుటుంబ సభ్యులు, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, నర్సిరెడ్డి, మునుకుంట్ల శేఖర్ గౌడ్, అతిథి రెస్టారెంట్ నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధి మంత్రి ఉత్తమ్‌తోనే సాధ్యం

## - పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడపంగు రాము

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితోనే సాధ్యమని పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడపంగు రాము అన్నారు. ఆదివారం పట్టణంలోని ఇందిరా భవన్‌లో జరిగిన పట్టణ యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో ఓటింగ్ ప్రక్రియ ద్వారా తనకు విజయం అందించిన పట్టణ యూత్ కాంగ్రెస్ సభ్యులకు ధన్య వాదాలు తెలియజేశారు. రాష్ట్రంలోనే నియోజకవర్గం అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా ప్రథమస్థానంలో రూపు దిద్దుకోనున్నదని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ యూత్ కాంగ్రెస్ పూర్తి స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రామస్వామి గుట్టవద్ద నిర్మాణంలో ఉన్న 2160 ఇండ్లను పేదలకు పంపిణీ చేసేందుకు మంత్రి ఉత్తమ్ కంకణం కట్టుకున్నారన్నారు. కోట్లాది రూపాయలతో పట్టణంలో రింగ్ రోడ్డు పనులు, బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. కొత్త,పాత బస్టాండ్ పునరుద్ధరణకు మంత్రి ఉత్తమ్ శ్రీకారం చుట్టారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి యూత్ కాంగ్రెస్ క్రియాశీలకంగా పని చేస్తుందని ఆయన తెలియ జేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పిల్లి శివ, కస్తాల రవీందర్, గొట్టిముక్కల రాములు, కస్తాల సైదులు, దగ్గుపాటి బాబురావు, బొల్లెద్దు అరుణ్ కుమార్, ఊదర రంజిత్, కోలపూడి ప్రవీణ్, భారతం రాజు,కామల్ల రాజా, మెండ రమేష్, కందుల వెంకన్న, మాదుగుల దశరధ్ పాల్గొన్నారు.



# విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీని ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా నాగభూషణం, ప్రధాన కార్యదర్శిగా రవికాంత్ తదితరులను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘం సీనియర్ నాయకులు ఒడ్లోజు వెంకటేష్, నూతన అధ్యక్షుడు నాగభూషణం మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీని బలోపేతం చేసి తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు కృషి చేస్తున్నామన్నారు. విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించేందుకు వారి ఉపాధిని మెరుగుపరి చేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తాము తమ సంఘం తరపున సొంత భవనం నిర్మించుకునేందుకు అదే రకంగా వృత్తి పరంగా ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. విశ్వబ్రాహ్మణులంతా ఏకతాటి మీద ఉంటూ సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తమ కమిటీ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణులకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ముందుండి వాటిని పరిష్కరిస్తామని అన్నారు. సంఘం పెద్ద ఎత్తున బలోపేతం చేసి ప్రభుత్వం తరపున అందే సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి విశ్వబ్రా హ్మణ కుటుంబానికి అందించేందుకు కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ బాధ్యు లకు జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట విశ్వబ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులుగా కందుకూరి భూషణం, ప్రధాన కార్యదర్శిగా పోత్కనూరి రవికాంత్, కోశాధికారిగా జనగాం గోపాల చారి, ప్రచార కార్యదర్శిగా పద్మనాభం, శివకుమార్ ఎన్నికయ్యారు. కాగా శివకోటి వీరస్వామి చిన్నోజు భగవానాచార్యులు గౌరవాధ్యక్షులుగా వ్యవహరిస్తారని సంఘం జిల్లా అధ్యక్షులు వడ్లకొండ ఉపేంద్ర చారి, సంగం సీనియర్ నాయకులు ఒడ్లోజు వెంకటేశులు ప్రకటించారు. కార్యక్రమంలో సంగం సభ్యులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని కొండమడుగు బీఆర్‌ఎస్ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి ఆడెపు ఆంజనేయులు సోదరుని కూతురు స్వర్ణరేఖసాయి,కురిమిండ్ల భానుచందర్ గౌడ్ పర్ణికల వివాహ వేడుకలకు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కడెం చంద్రశేఖర్,మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ చీర ఐలయ్య,దేవస్థాన కమిటి చైర్మన్ గాండ్ల బాలరాజ్,పంజాల రమేష్ గౌడ్,బీఆర్‌ఎస్వీ భువనగిరి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి మున్నా,కడెం కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని వెంకిర్యాల గ్రామంలో మహర్షి మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ కొండూరి మల్లేష్ నూతన స్కూల్ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆదివారం గ్రామమంతా మారుమోగింది. బర్ల ఆంజనేయులు గురు స్వామి ఆధ్వర్యంలో సన్నిదానం గురుస్వాములు గణేష్,తలారి మల్లేష్ గురుస్వాముల సహకారంతో హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు,రకరకాల పూలతో పూలాభిషేకాలు, ప్రత్యే పూజలు నిర్వహించారు. నూతన స్కూల్ భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్,సన్నిదానం గురుస్వాములు మెరుగు లక్ష్మీనారాయణ, పున్న సురేందర్, చెరుకు ధనంజయ,కంటే మహేష్,వాకిటి అంజిరెడ్డి, చింతల మహిపాల్ రెడ్డి,మధగని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంగడి నాగరాజును పరామర్శించిన చైర్మన్ ఆవేస్

భువనగిరి, మేజర్‌న్యూస్ : గాయపడిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంగడి నాగరాజును, యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఆవేజ్ పరామర్శించినారు. త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్ధించినట్లు, కాంగ్రెస్ అండగా ఉంటుందని భరోసా కల్పించినారు. వీరితో పాటు భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, అధ్యక్షులు మంగ ప్రవీణ్ పాల్గొన్నారు.



# బాలికల విద్యాలయాలను పరిశీలించిన మండల అధ్యక్షులు



మోతె, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వివిధ వసతులను పరిశీలించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. పిల్లలకు మంచి పోషిక ఆహారం అందిస్తూ మంచి విద్యను అందిస్తూ పిల్లల భవిష్యత్తుకు కృషి చేయాలనీ స్కూల్ ఇంచార్జీ గారికి, మరియు ఉపాధ్యాయూలను కోరారు. ఇట్టి స్కూల్ కి ఎలాంటి అవసరలు ఉన్న మాకు తెలియజేయండి గౌరవ స్థానిక %మీూ% పద్మావతి రెడ్డి గారి ద్రుష్టి కి తీసుకెళ్లి ఎలాంటి సమస్యను ఐన పరిష్కరించడానికి మా వంతుగా కృషి చేస్తామని చెప్పారు.

# పంచాయతీ కార్యాలయానికి స్థలం పరిశీలించిన సంతోష్ రెడ్డి



మోతె, మేజర్‌న్యూస్ : మండలం పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామంలో కీ.శే. కారింగుల రఘుపతి లింగమ్మల జ్ఞాపకార్ధంగా వారి కుమారుడు కారింగుల జానయ్య లక్ష్మినర్సమ్మలు నూతన గ్రామ పంచాయతీ కార్యాలయానికి 2 గుంటలు భూమిని విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ స్థలాన్ని పరిశీలించి అనంతరం కుటుంబ సభ్యులను అభినంధించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఇ రంగారావు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మినీ ఫంక్షన్ హాల్ శంకుస్థాపన చేసిన మండల అధ్యక్షుడు

మోతె, మేజర్‌న్యూస్ : మండలం పరిధిలోని రాఘవపురం క్రాస్ రోడ్ గ్రామంలో గల కోల రవి నూతన మినీ ఫంక్షన్ హల్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మోతె మండల కాంగ్రెస్ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మోతె మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# జనజాతర బహిరంగ సభకు వేలాదిగా తరలిరండి



భువనగిరి, మేజర్‌న్యూస్ : సిపిఎం జిల్లా 3వ మహాసభలు చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న సందర్భంగా ఈనెల 15 జరిగే జన జాతర బహిరంగ సభలో వేలాది మంది ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చినారు. ఆదివారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామం మహాసభల జయప్రదం కోరుతూ ముద్రించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధిలో ప్రజల పక్షాన సమరశీలంగా ఉద్యమించింది సిపిఎం ఎర్రజెండాని అన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నాటినుండి నేటి వరకు ఎర్రజెండా నాయకత్వంలో పోరాడినామని అన్నారు. జిల్లాలో విద్య, వైద్యం, ఉపాధి, ప్రాజెక్టులు పూర్తి కావాలంటే ప్రజలు ఎర్రజెండాను అక్కున చేర్చుకొని ఆదరించి పోరాటాలలో కలిసి రావాలని కోరారు. ఈ నేల15,16,17 తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో సిపిఎం జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంగా 15న నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో జిల్లా సమస్యలపై సమరభేరి మోగిస్తామని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిధులుగా సిపిఎం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు బివి. రాఘవులు, మాజీ పార్లమెంటు సభ్యులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ శాసనమండలి సభ్యులు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, మాజీ శాసనసభ్యులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డితో పాటు జిల్లా నాయకత్వం పాల్గొంటున్నారని ఈ బహిరంగ సభలో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, వృత్తి దారులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నర్సింహ కొరినారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గునుగుంట్ల శ్రీనివాస్, సిపిఎం మాజీ మండల కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, గ్రామ శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బోల్లెపల్లి కిషన్, సిపిఎం నాయకులు యండి.జహంగీర్, కడారి కృష్ణ, ముచ్చపతి బాలయ్య, ఎదునూరి జమ్మయ్య, గంగనబోయిన బాలనరసింహ, పాల సంఘం డైరెక్టర్ తొటకూరి మల్లేష్, నారగొని బాలరాజు, గంగాధరి వెంకటేశం,మైలారం శివ, బొల్లెపల్లి ప్రవీణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల పై యాదవులు అవగాహన పెంచుకొని రాజ్యాధికారం కోసం కృషి చేయాలి

### - చలకాని వెంకట్ యాదవ్

భువనగిరి, మేజర్‌న్యూస్ : దేశ, రాష్ట్ర రాజకీయాలపై అవగాహన పెంచుకొని యాదవులు రాజ్యాధికారం కోసం కృషి చేయాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ అన్నారు. ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాలలో యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. యాదవులు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులపాటు శిక్షణ తరగతులు ఏర్పాటు చేసామని ఆయన అన్నారు. భారతదేశ వ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలో యాదవ సామాజికవర్గం ఉందని, ఉత్తర భారత దేశంలో యాదవ సామాజిక వర్గం రాజకీయాలలో సీఎం స్థాయి వ్యక్తులు ఉన్నారని ఈసందర్భంగా ఆయన గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల లో యాదవులు రాజకీయ పార్టీలకు అతీతంగా గెలుపుకోసం కృషి చేయాలని యాదవ విద్యావంతుల వేదిక జిల్లా కమిటీకి ఆయన సూచించారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా భాత్క నరేష్ యాదవ్, జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా డాక్టర్ లోడంగి మహేష్ యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# ప్రభుత్వ విప్‌కు వినతి పత్రం అందించిన గ్రామపంచాయతీ కార్మికులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం చోల్లేరు గ్రామంలో ఆదివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు గ్రామపంచాయతీ కార్మి కులు వినతి పత్రం అందజేశారు. తమకు సకాలంలో సరైన వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అసెంబ్లీలో తమ తరఫున తమ సమస్యలను తెలియజేయాలని కోరారు. 51 జీవోను రద్దుచేసి 60 జీవ ప్రకారం వేతనాలు అందేలా కృషి చేయాలన్నారు. అర్హులైన గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్, కారోబార్లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శిగా పదోన్నతి కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా తమకు పిఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి తమను ఆదుకోవాలని వారికి వినతిపత్రం అందజేశారు. సందర్భంగా వారి సమస్యలను పరిష్కరిస్తారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారికి హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు భాస్కర్, సత్యనారాయణ, ఉప్పలయ్య, ఐలయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిటి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం చోల్లేరు గ్రామం నుండి జమ్మాపూర్ గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డుకు బీటీ రోడ్డుగా నిర్మించేందుకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల మధ్య మంచి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగా చోల్లేరు నుండి జమ్మాపూర్ కు వెళ్లే రోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు శంకుస్థాపన చేశామని, అతి త్వరగా ఈ పనులు పూర్తయి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మంచి రోడ్డు సౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను స్థానిక కాంగ్రెస్ నాయకులు చాలువలు పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చిన్నం శ్రీనివాస్, నాయకులు గడ్డమీద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : మాదకద్రవ్యాల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజ్ అన్నారు. తెలంగాణ విద్యా సమితి ఆధ్వర్యంలో ఈనెల 21న హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ లో జరగనున్న డ్రగ్స్ రహిత సమాజం కోసం 2కె పోస్టర్‌ను తెలంగాణ విద్యా సమితి అధ్యక్షులు పెండం తారక్ గౌడ్‌తో కలిసి ఆదివారం హైదరాబాద్‌లో దిల్ రాజు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దిల్ రాజు మాట్లాడుతూ యువత డ్రగ్స్ భారీనపడి భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా తల్లిదండ్రులకు తీవ్ర మనోవేదనకు గురిచేసినవారు అవుతారన్నారు. సమాజంలో ఉన్న విద్యా వంతులు, మేధావులు 2కె రన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ విద్యా సమితి అధ్యక్షులు తారక్ గౌడ్ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం ప్రభుత్వానికి అందించాలన్నారు. నియోజకవర్గంలో గౌడ సొసైటీ అధ్యక్షుడు వల్లపుదాస్ కృష్ణ గౌడ్ మంత్రి ఉత్తమ్ సహకారంతో డ్రగ్స్ నిర్మూలనకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిడ్డు సంతోష్, ఇస్లావత్ శీనునాయక్ పాల్గొన్నారు.

# విద్యుత్తు స్తంభాలు నాటారు...

- వైరు లాగేది ఎప్పుడు....?

- విద్యుత్తు సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే మంజూరు చేసిన నిధులు ఎక్కడ...?

- లూజ్ లైన్‌లు కోసం వేసిన విద్యుత్తు స్తంభాలు వృదాయేనా...?



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో పాత విద్యుత్తు స్తంభాలు, లూజ్ లైన్‌ల సమస్యతో ప్రజలు నాన ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఎప్పుడో నాటిన విద్యుత్తు స్తంభాలు, కాలనీల మధ్యలో లూజ్ లైన్‌లు ఉండటం వలన సరియైన విద్యుత్ సౌకర్యం లేదని అన్ని గ్రామాల ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు పరచడానికి గ్రామాల పర్యటనకు వెళ్లిన మునుగోడు ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి ముఖ్యంగా అన్ని గ్రామాల ప్రజలు విద్యుత్తు సమస్య గురుంచి తీసుకువెళ్లారు. వెంటనే ఆయన కేవలం విద్యుత్తు సమస్య పరిష్కారానికి మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 57 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. విద్యుత్తు సమస్య పరిష్కారానికి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దీంతో ప్రతి గ్రామంలో లూజ్ లైన్‌ల కింద విద్యుత్ స్తంభాల నాటీ వైర్ లాగలేదని తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అంటే నిధులు ఉండి వైర్ లాగా లేదా లేక దానికి సంబందించి కాంట్రాక్టర్ లేకపోలేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.మునుగోడు ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవ తీసుకుని సంబధిత అధికారులతో, కాంట్రాక్టర్‌లతో మాట్లాడిన ఇంత వరకు గ్రామాలలో నెలకొన్న విద్యుత్తు సమస్యను పరిష్కారించలేదని ఆరోపణలు వస్తున్నాయి. విద్యుత్ సమస్య పరిష్కారానికి నాటిన కొత్త విద్యుత్తు స్తంభాలు వృథా అవుతానని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇకనైనా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే కొత్తగా నాటిన విద్యుత్తు స్తంభాలకు వైర్ లాగించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# పడుగు పేకల ఆత్మీయ కలయికను జయప్రదం చేయాలి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన చేనేత పడుగు పేకల ఆత్మీయ కలయిక యాత్రలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రానికి ఆదివారం విచ్చేసిన సందర్భంగా యాత్రకు జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు గోశిక స్వామి, జిల్లా అధ్యక్షులు గుర్రం నరసింహ జిల్లా నాయకులు చేనేత కార్మికులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షులు వనశాంతి కుమార్ హాజరై మాట్లాడుతూ... చేనేత పరిశ్రమ కార్మికుల ఉపాధి సంక్షేమ అభివృద్ధి బోర్డులు ఏర్పాటు చేయాలని, సంక్షేమ బోర్డుకు 1000 కోట్ల రూపాయల బడ్జెట్ సహాయం కేటాయించాలని, ప్రతి చేనేత కార్మికుడి 5 లక్షల రూపాయల పెట్టుబడి సహాయమందించాలని, త్రిఫ్ట ఫండ్ పథకాన్ని తిరిగి కొనసాగించాలని, నూలు రంగులు సబ్సిడీ పథకం నగదు బదిలీ కొనసాగించాలని, ఇల్లు లేని చేనేత కార్మికులకు హౌస్ కం వర్క్ షడ్ పథకాన్ని పునరుద్దించాలని, ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని, చేనేత రుణాలు మాఫీ చేయాలని, చేనేత సహకార సంఘాలతో నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేసి నిధులను విడుదల చేయాలని, చేనేత సహకార సంఘాలకు టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గంజి మురళి,గౌరవ సలహాదారులు రమేష్, జిల్లా నాయకులు కందగట్ల ఆనంద్, కర్నాటి జనార్ధన్ గోశిక రవి,నరసింహ, అంజయ్య, కడవేరు శంకరయ్య, లక్ష్మయ్య, జెల్ల శ్రీనివాసులు, గుర్రం బాలరాజు,చంద్రకాంత్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ నియామకం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మున్సిపాలిటీ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ(వెంకటేశ్వర స్వామి) దేవాలయం నూతన కమిటీని దేవాలయ వ్యవస్థాపక అధ్యక్ష, సభ్యులు పుర ప్రముఖుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని నియామకం చేశారు. నూతన అధ్యక్షులుగా నాగిళ్ల రామ చంద్రం, ఉపాధ్యక్షులు ఊదరి శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శిగా ఊదరి శంకర్, కానుగు శేఖర్ ముదిరాజ్, ప్రచార కార్యదర్శి తోర్పునూరి మల్లేష్, సాంస్కృతిక కార్యదర్శిగా ఎలుకరాజు నాగరాజు (మల్లేష్) సభ్యులను నియమిం చారు. అనంతరం నూతన కమిటీ చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజును కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియ జేశారు. దేవాలయ అభివృద్ధికి వారి సహకారం ఉంటుందని పట్టణంలోని ప్రముఖులు సహకరించి త్వరలో జరగబోయే కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలని నూతన కమిటీకి సూచించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలంలోని గుండ్ల బావి గ్రామానికి చెందిన ఆవుల మల్లయ్య, చిదుగుళ్ళ ఎల్లమ్మలకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆదివారం లబ్ధిదారుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ గుండ్లబావి గ్రామ శాఖ అధ్యక్షులు గంగాపురం వెంకటేష్ గౌడ్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నందగిరి పరమేష్, నూకల యాదయ్య, నందగిరి సురేష్, పల్లె వెంకటేశం, చీకూరి రాజు, టేకుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# పెళ్లిరోజు పురస్కరించుకొని అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్షపరులకు నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా ప్రియాంక హాస్పిటల్ యజమానులు డాక్టర్ శ్వేతా ప్రియాంక సుధీర్ పెళ్లిరోజు పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ శ్వేతా ప్రియాంక సుధీర్ దంపతులచే నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ దాతలు మాట్లాడుతూ... వారి పెళ్లి రోజు సందర్భంగా అయ్యప్ప స్వామి దీక్షపరులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేయడం ఎంతో సంతోషంగా, ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోర్పునూరి నరసింహ,చెరుకు అశోక్ గౌడ్, చెవగొని మహేష్ గౌడ్, అయితగోని శ్రీను గౌడ్, మల్లేష్ చారి, నాగరాజ్ గౌడ్, మల్లేష్ గౌడ్, రాజు, గణేష్, రాము, మల్లేష్, శ్రీకాంత్‌సన్నిదాన అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప పడి పూజ



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి పడి పూజను ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన మండపంలో గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అమ్మవారు, అయ్యప్ప స్వాములు ప్రతిష్ఠించి అష్టోత్తరాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అయ్యప్పకు పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అనంతరం పడి 18మెట్ల పై కర్పూరం వెలిగించారు. గురుస్వామి ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించగా ఈ కార్యక్రమంలో గురుస్వాములు రామలింగం, శ్రీనివాస్, సత్యనారాయణ, శశి, దామెర సోమయ్య, ప్రసాద్, కె.శేఖర్, లక్ష్మణ్, సంతోష్, చంద్రశేఖర్, నరేందర్, పాండు, స్వాములు శ్రీపతి, భద్రయ్య, కనక రత్నం, సోమప్ప,ఇషిత తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : సాయుధ పోరాట వారసత్వ చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఎం) యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలు డిసెంబర్ 15,16,17, తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో జరుగుతున్నాయని, డిసెంబర్ 15 న జరిగే గొప్ప బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం మోత్కూర్ మండలంలోని పాటిమట్ల గ్రామంలో మహాసభలకు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మౌలికమైన ప్రజా సమస్యలపై నిరంతరం సిపిఎం ఉద్యమాలు నిర్వహించడం జరుగుతుందని, పాలకుల నిర్లక్ష్యం మూలంగా జిల్లాలో ఏ ఒక్క ప్రధాన సమస్య సంపూర్ణంగా పరిష్కారం కాలేదని అన్నారు. జిల్లా అభివృద్ధికి మూలాదారమైన సాగునీటి సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. మోత్కూర్ మండలంలో ప్రధాన సమస్యలైనా బునాదిగాని కాల్వ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ముప్పై పడకల ఆసుపత్రి, బస్సుడిపో, రెవిన్యూ డివిజన్ ఏర్పాటు లాంటి అనేక సమస్యలు పాలకుల నిర్లక్ష్యం వల్ల, అమలులో జాప్యం జరుగుతుందని విమర్శించారు. ప్రజాసమస్యల పై నిరంతరం ఉద్యమాలు నిర్వహించటం జరుతుందని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటానికి వన్నె తెచ్చిన భువనగిరి ప్రాంత ఉద్యమ వీరుల వారసత్వాల పురిటిగడ్డ అయిన చౌటుప్పల్ లో 15 న జరిగే గొప్ప బహిరంగసభకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శి కురిమేటి యాదయ్య, రేగోటి అశోక్, కురిమేటి సుగుణమ్మ, చిరుమర్తి యాదయ్య, కురిమేటి సోమయ్య, దొండ అవిలమ్మ, వాటం అశోక్, మంగమ్మ పాల్గొన్నారు.

# ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

నిడమనూరు, మేజర్‌న్యూస్ : నిడమనూరు పరిధిలోని రేగుల గడ్డ గ్రామ ఆంజనేయస్వామి ఆలయ నూతన పాలకవర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్‌గా చామల కేశవరెడ్డి, సభ్యులుగా చామల రాంరెడ్డి, మల్లికంటి అంజయ్య, పెళ్లి సైదమ్మ, బొల్లంపల్లి కమలమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడవల్లి రంగసాయిరెడ్డి, అంకతి సత్యం, ముంగి శివమారయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, మేరెడ్డి వెంకటరమణ, నర్సింగ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కత్ ప్రింటెడ్ చీరలని అరికట్టాలని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డికి వినతి





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పోచంపల్లి ఇక్కత్ ప్రింటెడ్ చీరలను అరికట్టాలని ఆదివారము భువనగిరి పార్లమెంటు సభ్యులు, సెంట్రల్ టెక్స్‌టైల్స్ కమిటీ స్టాండింగ్ కమిటీ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి పోచంపల్లి టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవ కుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లవ కుమార్ మాట్లాడుతూ పోచంపల్లి ఇక్కత్ పరిశ్రమ ప్రింటింగ్ కావడం వలన ఒరిజినల్ ఇక్కత్‌కు విలువ లేకుండా పోవడం జరుగుతుందన్నారు. గుజరాత్‌లోని సూరత్, బరోడా, అహ్మదాబాద్ అదేవిధంగా తమిళనాడు కేరళ ఇతర ప్రాంతంలో కూడా ప్రింటింగ్ అవుతుందని వాటిని అరికట్టాలని ఆయనను కోరారు. దాంతో పాటుగా ఇంకా కొన్ని చేనేత పరిశ్రమ సంబంధించిన విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ తడక యాదగిరి, కర్నాటి బాల్ రాజ్, కుడికాల రామ్ నరసింహ, గంజి బాలరాజు, కోశాధిపతి మంగళపల్లి రమేష్, సీత భవాని, సీత కృష్ణ, ఏకెఎల్‌బి వర్తక వ్యాపార సంఘం అధ్యక్షులు గుండు శ్రీరాములు ,కాంగ్రెస్ నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి పేదలకు అండ

- కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి మాకు అప్పగించారు
- పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులు మేం చేసి చూపుతున్నాం
- అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నేతలు మాకు అడ్డుపడుతున్నారు
- కేసీఆర్ శాసనసభకు వచ్చి ప్రతిపక్ష నేత పాత్ర పోషించాలన్న ఎమ్మెల్యే బాలు నాయక్
- పెద్దరికం వహించి ఎదుగుతున్న నేతలకు మార్గదర్శనం చేయాలని సూచన

దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గంలో ఉన్న ప్రజలు ప్రమాదవశాత్తుతో బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయుతనిస్తూ పలువురు మండలానికి చెందిన వివిధ గ్రామంలోని 100 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సుమారు 52 లక్షల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలునాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారన్నారు. దేవరకొండలో ప్రస్తుతం ఉన్న 100పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా మార్చి ప్రజలకు అందుబాటులో తీసుకోవస్తున్నాం అన్నారు. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. అనంతరం నేరేడుగొమ్ము, చందంపేట మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం. కాంగ్రెస్ ప్రజా పాలనలో లబ్ధిదారులందరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అన్ని రంగాల్లో మహిళలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేని వారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. సంక్రాంతి పండుగ నాటికి అర్హులైన వారి అందరికీ ఎకరాకు 7500 రూపాయల



చొప్పున రైతు భరోసా పథకాన్ని అమలు చేయబోతున్నాం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, పిఏసిఎస్ కొండ్ర శ్రీశైలం యాదవ్, చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీలు దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, సర్వయ్య యాదవ్, గోవింద్ యాదవ్, బిక్కు నాయక్, సీనియర్ నాయకులు తిప్పర్తి రూక్మా రెడ్డి, తెర సత్యనారాయణ రెడ్డి, యుగంధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కసార్ల వేంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు బద్య నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కౌన్సిలర్ పున్నబోయిన భూదేవి సైదులు, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ యాదవ్, గడ్డం వెంకటయ్య,కో ఆప్షన్ సభ్యులు సాదిక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, మాజీ పాప నాయక్, ముచ్చర్ల గిరి, సర్పంచ్ శ్రీను నాయక్, రంగయ్య, యువ నాయకులు కేతావత్ రమేష్ నాయక్, బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్, మకట్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది కాలంలో ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం : మాజీ ఎమ్మెల్యే భగత్

హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ క్యాంప్ ఆఫీసులో పత్రికా సమావేశం నిర్వహించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నేను ఎమ్మెల్యేగా ఏడాది కాలంలో 150 కోట్ల రూపాయలు తీసుకొచ్చి నియోజకవర్గంలో రోడ్లు, భవనాలు, వంతెనలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ కాలుల నిర్మాణం తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేశాను. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల అమలు చేయడం చేతకాక తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ పైన ఎమ్మెల్యే అవాకులు చవాకులు మాట్లాడడం తగదు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు రైతుబంధు రైతు బీమా వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, కెసిఆర్ కిట్టు, దళిత బంధు బీసీ బందు, వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలు చేనేత బీడీ కార్మికులకు పింఛన్లు అందజేయడం జరిగింది కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 హామీల్లో ఏ ఒక్క హామీని కూడా అమలు చేసిన దాఖలాలు లేవు. రైతులందరికీ పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేయలేదు, ఎకరానికి 15000 రూపాయలు చొప్పున ఇస్తామన్న రైతు భరోసా ఇవ్వలేదు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2016 రూపాయల ఉన్న పింఛన్లు నాలుగువేల రూపాయలు పెంచి డిసెంబర్ 9వ తారీకు నుంచి ఇస్తామన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయిన నేటికీ పింఛన్లను పెంచలేదు, కళ్యాణ లక్ష్మి కింద గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష 116 రూపాయలు ఇచ్చేది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారు కానీ నేటికీ కూడా అమలు చేయడం లేదు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇస్తామన్న నెలకు2500 రూపాయలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఇవ్వడం లేదు. గతంలో బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా పని చేశారని చెప్పి ప్రభుత్వ ఉద్యోగులకు రాజకీయంగా వేధింపులకు గురి చేయడం సరికాదు.హాలియా నందికొండ మున్సిపాలిటీ అయ్యేనాటికి కాంగ్రెస్ పార్టీ వారు నియమించిన వ్యక్తులే ఉద్యోగులుగా ఉన్నారు. కానీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్కరోజు కూడా కాంగ్రెస్ పార్టీ నియమించిన ఉద్యోగుల పైన రాజకీయ వేధింపులకు పాల్పడలేదు. గతంలో ఉన్న నాయకులు ఉన్నప్పుడు చేపట్టిన లిఫ్ట్ ఇరిగేషన్, ఆసుపత్రి భవన నిర్మాణ పనులను సైతం బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మా నాన్న ఎమ్మెల్యే గా ఉండి పూర్తి చేయించడం జరిగింది. అధికారం ఎవరికి శాశ్వతం కాదు ఈరోజు అధికార పార్టీ నాయకులు, ఎమ్మెల్యే ఏ విధానాన్ని అనుసరిస్తే భవిష్యత్తులో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అదే విధానాన్ని అనుసరించడం జరుగుతుంది. నల్లగొండ జిల్లాను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే యాదాద్రి ధర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్ తో పాటు నల్లగొండకు మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఫోటోషూట్ కోసం జిల్లాకు వచ్చారే తప్ప ఆయన చేసిన అభివృద్ధి ఏమీ లేదు. తాజ్ మహల్ చార్మినార్ ముందు నిలబడి ఫోటో దిగి ఇది నేనే కట్టించాను అన్న చందంగా ఉంది కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరు అని మాజీ ఎమ్మెల్యే వ్యంగ్యాస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, జటావత్ రవి నాయక్, నాగులవంచ తిరుపతి రావు, పట్టణం అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, మున్సిపాలిటీ మజీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, మాజీ మార్కెట్ చైర్మన్‌లు జవాజీ వెంకటేశ్వర్లు, కామెర్ల జానయ్య, మాజీ ఎంపీపీ ఏడుకొండలు, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, త్రిపురారం మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటా చారి,కో ఆప్షన్ నెంబర్లు చాపల సైదులు, రావుల లింగయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్లు సురభి రాంబాబు, ఆవుల సైదులు, బైరం కృష్ణ, యూత్ అధ్యక్షులు పగడోజు సైదా చారి, మెండే సైదులు,రెడ్డి పల్లి జానకి రాములు, మధు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

